5. సొలోమోనుకన్న శ్రేష్ఠుడు - సర్వజ్ఞానమునకు ఆధారుండు
పదివేలలో అతిప్రియుండు - పదిలముగ మ్రొక్కెదము ॥సొగి॥

6. రాజులకంటే శ్రేష్ఠుండు యాజకులనుగా మనలను చేసెన్
రారాజుగ త్వరలో వచ్చున్ - రయముగను మొక్రెదము ॥సొగి॥

7. అందరిలో అతి శ్రేష్ఠుండు - మనకందరికి తానే ప్రభువు
హల్లెలూయకు పాత్రుండు - అనుదినము మ్రొక్కెదము ॥సొగి॥

# 692

ప॥ సీయోను పాటలు సంతోషముగను పాడుచు సీయోను వెళ్ళుదము

1. లోకాన శాశ్వతానందమేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకమునందు - కొంతకాల మెన్నోశ్రమలు ॥సీ॥

2. ఐగుప్తును విడిచినట్టి మీరు - అరణ్యవాసులై యీ ధరలో
నిత్యనివాసము లేదిలలోన - నేత్రాలు కానానుపై నిల్పుడి ॥సీ॥

3. మారానుపోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసియున్న
నేమి - నీరక్షకుండగు యేసే నడుపును - మారని తనదు
మాట నమ్ము ॥సీ॥

4. ఐగుప్తు ఆశల నన్నియు విడిచి - రంగుగ యేసుని
వెంబడించి పాడైన కోరహు పాపంబుమాని -విధేయులై విరాజిల్లుడి ॥సీ॥

5. ఆనందమయ పరలోకంబు మనది - అక్కడనుండి
వచ్చునేసు సీయోను గీతము సొంపుగ కలసి - పాడెదము
ప్రభుయేసుకు జై ॥సీ॥

# 693

ప॥ స్వచ్ఛంద సీయోనువాసి - సర్వాధికారి కస్తూరిపూ రాసి
అ॥ప॥ వర్తమాన భూత భవిష్యత్కాలవాసి - అల్ప ఓమేగ
తానే - అద్యంతము మన యేసే ॥స్వ॥

1. ఇదిగో నేనొక నిబంధనను - అద్భుతముగ జేతున్
నీ ప్రజలందరి యెదుట - పరిశోధింపజాలని మహా - పనులెల్ల
ప్రభు - వే - లెక్క లేని అద్భుతముల్ - మక్కువతో చేయువాడు ॥స్వ॥



2. సంగీతనాదములతోడ - సీయోనుపురము - సొంపుగను చేరితిమి
శాశ్వత సంతోషము - మా శిరములపై వెలసెన్ - దుఃఖము
నిట్టూర్పును పోయెన్ - మిక్కిలి ఆనందము కల్గెన్ ॥స్వ॥

3. నీలముల పునాదులు వేసి - నీలాంజనములతో
మాణిక్యమణులతో - సువర్ణ సునీయములతో
సూర్యకాంతముతో - ప్రశస్త రత్నములతో
ప్రవిమలముగా - నిను కట్టెదను ॥స్వ॥

4. సుమముల హారము - సంతోషానందతైలము నీవె
స్తుతి వస్త్రమును నీ - వే - ఉల్లాస వస్త్రంబు నీవే
విడుదలయు నీ వే - హితవత్సరము విముక్తి
ఆత్మాభిషేకము నీ వే ॥స్వ॥

5. జలములలో బడి దాటునపుడు బలమై యుండెదను
నీతోడై యుండెదను - నదులలో బడి వెళ్ళునప్పుడు
నీపై పారవు - అగ్ని మధ్యను నడిచినను
జ్వాలలు నిను కాల్చగలేవు ॥స్వ॥

6. ఇత్తడి తలుపులు - పగులగొట్టెద - నినుప గడియలను
విడగొట్టెదను నేను - అంధకారస్థలములలో నున్నట్టి నిధులను
రహస్యములో మరుగైన - ధనమును నీ కొసంగెదను ॥స్వ॥

7. గర్భమున పుట్టినది మొదలు - తల్లి ఒడిలోన
కూర్చుండినది మొదలు - నేను చంక పెట్టుకున్న నాదు ప్రజ
లారా - ముదిమి వచ్చు వరకు నిన్ను - ఎత్తి కొనువాడను నేనే ॥స్వ॥

# 694

ప॥ స్తోత్రం చెల్లింతుము - స్తుతిస్తోత్రము చెల్లింతుము
యేసునాథుని మేలులు - తలంచి (2) ॥స్తోత్రం॥

1. దివారాత్రములు కంటిపాపవలె కాచి (2)
దయగల హస్తముతో - బ్రోచి నడిపించితివి (2) ॥స్తోత్రం॥

2. గాఢాంధకారములో కన్నీటి లోయలలో
కృశించిపోనీయక - కృపతో బలపరచితివి ॥స్తోత్రం॥